వ్యాపారులకు అండగా ఉంటాం


వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి


హాజరైన వ్యాపారులు

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొస్తే వ్యాపారులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు, వ్యాపారులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన వెంటనే చిరు వ్యాపారులు, పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. ప్రధానంగా పరిశ్రమల ఏర్పాటుకు పెద్దపీట వేసి, వ్యాపారాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు చన్న వీర, ఇస్మాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, ప్రముఖులు, వ్యాపారులు పాల్గొన్నారు.

విశ్రాంత వీఆర్‌ఓ విఠల్‌రెడ్డి మృతి

కణేకల్లు: మండలంలోని గెనిగెరకు చెందిన విశ్రాంత వీఆర్‌ఓ పాటిల్ విఠల్‌రెడ్డి (75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, యర్రగుంట మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి తదితరులు విఠల్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

గెలిపించండి.. ప్రజాసేవకుడిగా ఉంటా


రంగయ్య రోడ్‌షోకు హాజరైన కార్యకర్తలు, నాయకులు


ఎరడికెరలో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

- ఎన్నికల రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: ప్రజా సమస్యలు తెలిసిన వాడిని.. నియోజకవర్గానికి ప్రజా సేవకుడిగా ఉంటా.. త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిపించండి అని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కోరారు. ఆదివారం మండలంలోని ఎస్.కోనాపురం, సూగేపల్లి, సంతే కొండాపురం, మామడూరు, పాల వెంకటాపురం, జింకలదొడ్డి, గొల్లలదొడ్డి, ఎరడికెర, పడమటి కోడిపల్లి, గొల్లలదొడ్డి, పొబ్బర్లపల్లి, శరణప్ప మఠం గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. రంగయ్యతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పార్టీ నేత ఉమా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే తాను కళ్యాణదుర్గం నుంచి తుమకూరు రైల్వే పనులకోసం రూ.250 కోట్లు నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. త్వరలో ఇక్కడి నుంచి బెంగుళూరుకు రైలు సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని గ్రామాల్లో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు. బీటీపీ కాలువ పనులు పూర్తి చేయిస్తానన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఉపాధి కల్పించేలా పరిశ్రమలను తీసుకొస్తామన్నారు.

టీడీపీ పని అయిపోయింది..

రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. చంద్రబాబును నమ్మే పరిస్థితిల్లో ప్రజలు లేరన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రంగయ్య, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమం అందాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని బీటీపీ కాలవ పనులు పూర్తి చేయకుండా, డబ్బులు డ్రా చేసుకుని, నిర్లక్ష్యం చేశాడని విమర్శించారు. కళ్యాణదుర్గాన్ని లూటీ చేసేందుకు డేరా బాబాగా ఊరి చివరన డేరా వేసుకొని ఉన్నాడన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి డేరాను పీకేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, కురబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణస్వామి, జెడ్పీటీసీ ప్రభావతి, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ బసవరాజు, సీనియర్ నాయకులు గంగాధరప్ప, రేవన్న, పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్ నాయక్, నాయకులు ఎర్రిస్వామి, తిప్పేస్వామి గౌడ్, నజీర్, యల్లప్ప, సర్పంచులు అంజినమ్మ, మమత, శెట్టిగారి మంజునాథ్, రామ్మోహన్, ఎంపీటీసీలు సువర్ణమ్మ, వరలక్ష్మి, నరసింహులు, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఎస్సీసెల్ దేవపుత్ర, మాజీ సర్పంచు నరసింహులు, మండల యూత్ కన్వీనర్ రాము, విజయ్, గంగాధర్, తలారి వెంకటేశులు, గంగాధర్, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

హనుమప్ప కుటుంబానికి పరామర్శ

బ్రహ్మసముద్రం మండలంలోని పాల వెంకటాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త హరిజన హనుమంతప్ప (75) ఆదివార మృతి చెందాడు. ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా తదితరులు హనుమంతప్ప మృతదేహానికి నివాళులర్పించారు.

నేడు రంగయ్య రోడ్ షో

బ్రహ్మసముద్రం : మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య రోడ్ షో ఉంటుంది. ఉదయం 8 గంటలకు ముప్పలకుంటలో ప్రారంభమై, పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి , ఎర్రకొండాపురం, భైరసముద్రం, చెలిమేపల్లి, చెలిమేపల్లి గొల్లలదొడ్డి, గోవిందయ్యదొడ్డి, వేపులపర్తి, గుండిగానిపల్లి, పోలేపల్లి, భైరవానీతిప్ప, కపటలింగనపల్లి గ్రామాల్లో కొనసాగుతుంది.

మెట్టు గెలుపులో దళితులే కీలకం కావాలి


రాయదుర్గం: దళిత వాడలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


43 ఉడేగోళంలో ప్రచారం చేస్తున్న మెట్టు శాంభవి


మల్లాపురం లేఅవుట్‌లో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గెలుపులో దళితులే కీలకం కావాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, నాయకులు బేలోడు రామాంజనేయులు, ఉడేగోళం గోవిందప్ప, గుమ్మఘట్ట కేఎం రాజు, కలుగోడు బానేటీ రామాంజనేయులు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని కణేకల్లు, డి హీరేహాళ్, రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో వారు పర్యటించారు. దళిత కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తరఫున ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ దళితుల ద్రోహి చంద్రబాబు అన్నారు. టీడీపీకి ఓటేస్తే దళిత జాతికి అన్యాయం చేసినవారమవుతామన్నారు. దళితులను హేళన చేసి మాట్లాడిన దుర్మార్గుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. దళితుల సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో దళిత నాయకుడు బీటీపీ వన్నూర్‌స్వామి, బేలోడు శాంతేష్ పాల్గొన్నారు.

మెట్టు యశోదమ్మ ఎన్నికల ప్రచారం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మల్లాపురం లేఅవుట్, 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణ మహిళా విభాగం కన్వీనర్ వైజాగ్ రిబ్కా, కౌన్సిలర్లు బండి అజయ్, పొరాళ్ల గోవిందరాజులు, కొంతం దేవరాజు, చేనేత విభాగం నాయకుడు నాగప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు దివాకర్, కృష్ణమూర్తి, గోరంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని 43 ఉడేగోళంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కోడలు మెట్టు శాంభవి ఆదివారం ప్రచారం చేశారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, వేమన, గోపాల్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని మాజీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి కోరారు. ఆదివారం ఉద్దేహాళ్, దేవగిరి క్రాస్, బొమ్మనహాళ్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, శీన, వన్నూరుస్వామి, ముత్తన్న, రవి, చంద్ర, పయ్యావుల సత్యన్న, మహేశ్వరనాయుడు పాల్గొన్నారు.

నేడు మెట్టు రోడ్ షో

కణేకల్లు: మండలంలోని నల్లంపల్లి, పుల్లంపల్లి, పులచెర్ల, గోపులాపురం, యర్రగుంట గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి రోడ్ షో ఉంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు నల్లంపల్లిలో రోడ్ షో ప్రారంభమవుతుంది.

నేడు మెట్టు విస్తృత ప్రచారం

గుమ్మఘట్ట: కేపీ దొడ్డి, అడిగుప్ప, భూతయ్యనగర్, సిరిగెదొడ్డి, చెరువుదొడ్డి, కరిసూరయ్యదొడ్డి, మొండూరుదొడ్డి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సోమవారం ప్రచారం చేయనున్నారు.

క్లుప్తంగా

125 మందికి ఉచిత ఖత్నా

రాయదురంటౌన్: స్థానిక పట్టణంలోని జామియా అన్వారుల్ ఉలుమ్ మదరసాలో అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 125 మంది చిన్నారులకు ఉచిత ఖత్నా (సున్తీ) చేశారు. అనంతరం అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ సర్మాస్, సభ్యులు నిత్యావసర సరుకుల కిట్లు అందించారు. ప్రభుత్వ ఖాజీ సైపుల్లా, కార్యదర్శి లడ్డు మహ్మద్ షఫీ, సహాయ కార్యదర్శి హంజేఫా, కోశాధికారి అహ్మద్‌హుస్సేన్, కమిటీ సభ్యులు డ్రైవర్ బాష, ఖాసీం, ఉమ్రలీ, రజాక్, షేక్ జాకీర్, షాకీర్, ఖలీల్ డాక్టర్ తనయుడు అతావుర్ రహమాన్, మూసా పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు చేయండి


కంబదూరు సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

కంబదూరు: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కర్ణాటక నుంచి మద్యం, నగదు, డ్రగ్స్ తరలించకుండా దాడులు, తనిఖీలు చేయాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం ఆయన కంబదూరు సెబ్ పోలీసు స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ టక్కి బాషా, ఎస్ఐ వెంకటరత్నం పాల్గొన్నారు.

గజ వాహనంపై శ్రీవారు



బొమ్మనహాళ్: మండల కేంద్రంలో వెలసిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం గజవాహనంపై స్వామి వీధుల్లో ఊరేగారు. ఉదయం నుంచి శ్రీవారికి వేద పండితులు ఆధ్వర్యంలో పవిత్ర గంగాజలాభిషేకం, పంచా మృతాభిషేకం, మహామంగళహారతి , అన్నసంతర్పణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం గజవాహనంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి వీధుల్లో ఊరేగించారు.


వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, పార్టీ నేత ఉమా

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లికి చెందిన 10 కుటుంబాలు, కోనాపురం నుంచి నాలుగు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం కళ్యాణదుర్గంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పిల్లలపల్లికి చెందిన మండల శీనప్ప, బోయ వన్నూరుస్వామి, బోయ మోహన్, కృష్ణమూర్తి, వడ్డే రామాంజనేయులు, వడ్డే చిట్టెప్ప, వడ్డే వెంకటన్న, సందాలి ఈరన్న, కోనాపురం నుండి

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం


కళ్యాణదుర్గం: దేవాదులకొండలో ప్రచారం చేస్తున్న తలారి రంగయ్య సతీమణి ఉషా


కుందుర్పి మండలం కెంచంపల్లిలో ప్రచారం చేస్తున్న దృశ్యం

కుందుర్పి: జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఎం మోహన్ రెడ్డి, నాయకురాలు చందన శివాజీ అన్నారు. ఆదివారం కుందుర్పి, ఎర్రగుంట,అల్లాపురం,అప్పిలేపల్లి తదితర గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణశాస్త్రి, మారుతేశ్వరీ, హనుమంతరాయుడు, నగేంద్ర,నారాయణస్వామి, బాబు, లక్ష్మణమూర్తి, రాజగోపాల్ పాల్గొన్నారు.

పలు వార్డుల్లో తలారి ఉష ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీలోని 6,7,12, 19,23, వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య సతీమణి తలారి ఉష ఆదివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సురేష్, తిరుమల చంద్రమ్మ, పూసుల భాగ్యమ్మ, అర్చన, షెక్షా, శ్రీనివాసులు, తిరుమల వెంకటేశులు, సుధీర్, మంజు, దివ్య, రాధ, రిజ్వాన ఎర్రిస్వామి, ఫణీంద్ర, బసవరాజు, కిరిటీ, టైలర్ శీన, హరి పాల్గొన్నారు.

డేరా బాబును నమ్మొద్దు

కుందుర్పి: టీడీపీ అభ్యర్థి డేరా బాబును నమ్మి ఓట్లేస్తే కళ్యాణదుర్గం అధోగతి పాలవుతోందని వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి అన్నారు. ఆదివారం జంబుగుంపల పంచాయతీలోని కెంచంపల్లి, కలిగొలిమి, అప్పాజిపాళ్యం తదితర గ్రామాల్లో సర్పంచ్ గంగాధరతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కుందుర్పి,శెట్టూరు,కంబదూరు తదితర మండలాల దళిత నాయకులు పాల్గొన్నారు.

కురాకులపల్లిలో ప్రచారం

కంబదూరు: మండలంలోని కురాకులపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, గుద్దెళ్ల నాగరాజు, చంద్రశేఖర్ యాదవ్, నాగరాజు, రవి, గోపాల్, నరసింహప్ప, నాగేంద్ర, గంగన్న, లింగారెడ్డి, మల్లికార్జున, వన్నప్ప, నరసింహుడు ఆదివారం ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక


ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చెరువుదొడ్డి టీడీపీ నాయకులు


మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రంగసముద్రం టీడీపీ నాయకులు

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట: మండలంలోని చెరువుదొడ్డి, రంగసముద్రానికి చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో ఆదివారం పార్టీలో చేరారు. మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, చెరువుదొడ్డి రామాంజనేయులు, రామన్న ఆధ్వర్యంలో విరుపాక్షి, ఆవుల భీమన్న, సన్నపాలన్న, పరంగిఈశ్వర్, కనుకూరి కిరణ్, మేకల ఓబన్న, పరంగిలక్ష్మన్న, జగలూరు రంగస్వామి, సిద్దేశ్, మొండూరుదొడ్డి పాలనాయకలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రంగసముద్రానికి చెందిన టీడీపీ నాయకులు ధనుంజయ, హనుమంతు, శివలింగ, నరసింహ, బొమ్మన్న, నాగరాజు, బాబులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వెంకటనారాయణరెడ్డి, గోవిందు, మంజునాథరెడ్డి హరీష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలోవైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి, రుద్రప్ప, లక్ష్మణ్ణ, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


సూగేపల్లిలో పార్టీలోకి చేరుతున్న దృశ్యం


కంబదూరు: పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

గుద్దెళ్ల నాగరాజు, అనంతపురం నాగరాజు, కట్లపుడి నాగేంద్రతోపాటు పలువురు పార్టీలో చేరారు. బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లిలో కంబదూరు మండలం కర్తనపర్తికి చెందిన గజ్జి నాగరాజు, గాలి దొణప్ప, నాగరాజులు ఐపార్శపల్లికి చెందిన మహేష్, సూగేపల్లికి చెందిన రమేష్‌లు టీడీపీ, కాంగ్రెస్‌లను వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు.

కంబదూరు: మండలంలోని కురాకులపల్లి, అయ్యంపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నాయకులు బాబురెడ్డి, గుద్దెళ్లనాగరాజు, భీమేష్ సమక్షంలో టీడీపీకి చెందిన నాగన్న, నరసప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు.

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **TALARI RANGAIAH,**
D.No.8/1400, Yerranela Veedhi,
KALYANDURG, Anantapur District-515 761.

Name of political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)
Name of Election : Election to The Legislative Assembly of Andhra Pradesh
*Name of Constituency : 154-KALYANDURG ASSEMBLY CONSTITUENCY

I, **Talari Rangaiah** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details cases of conviction for criminal offences:

Sl. No	Name of the Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	Judicial Magistrate of Second Class (Spl. Railways), Dharmavaram, Anantapur District Dated : 15-02-2019	Allegedly involved in tress pass on to the Railway Track at Anantapur Railway Station. A case in STC No. 126/2019 (Cr.No.353/2018, U/s 147 of Railway Act) and imposed a fine of Rs. 150/-	Only a fine of Rs. 150/- has been imposed

*In the case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- TALARI RANGAIAH

Format C-1
(for candidate to publish in Newspapers ,TV)

Declaration about criminal cases:

(As per judgment dated 25th September, 2018 of Ho'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Mettu Govinda Reddy,**
Son of Late MettuThimmappa,
Door No.10-1-5/6-2, Anantapur Road,
Rayadurg-515 865, Ananthapuramu District.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.**
Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH.**
*Name of Constituency : **148-RAYADURG ASSEMBLY CONSTITUENCY.**

I, **METTU GOVINDA REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	**Special Court for Trial of MPs and MLAs, Vijayawada.**	**C.C. No. 50 of 2018.**	**Trial**	**Under Sections 143, 188, 447, 186, 506 R/W 149 IPC.Wantonly giving provocation with intent to cause riot, disobedience to order of public servant, criminal trespass, obstructing public servant in discharge of public functions and criminal intimidation with common object.**

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

Sd/- METTU GOVINDA REDDY